హామీల అమలులో బీజేపీ విఫలం

ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆమనగల్లు, డిసెంబర్ 3 : గత మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో ఆ పార్టీ నాయకులు పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ దుయ్యబట్టారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మామీలను విస్మరించినందుకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేనావత్ పత్యానాయక్ మాట్లాడుతూ.. గత మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమనగల్లు మున్సిపాలిటీకి ప్రత్యేకంగా ఇండ్లు లేని వారికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 2 వేల ఇండ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. పాలకవర్గం పూర్తి కావస్తున్నా ఇండ్లు ఇంకా ఎందుకు మంజూరు కాలేదని ఆయన ప్రశ్నించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మున్సిపాలిటీ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, సీనియర్ నాయకులు ఎంగలి రఘు, సయ్యద్ ఖలీల్, వస్పుల సాయిలు, నాయకులు వెంకటేష్, కొమ్ము ప్రసాద్, ఎనుమల్ల రమేష్, చంద్రునాయక్, శివకుమార్, సైదుల్ గౌడ్, వస్పుల రంజిత్, జగన్, లండం యాదయ్య, గణేష్, మహేష్, దేవేందర్, గణేష్‌నాయక్ ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

విజేతలకు బహుమతులు అందజేసిన ఎంఈవో లక్ష్మణ్‌నాయక్

షాబాద్, జనవరి 3: విద్యార్థులు చదువులో ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని షాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఆంగ్ల భాషా ఉపాధ్యాయుల సమాఖ్య ఆధ్వర్యంలో మండల స్థాయి వక్తృత్వ, భాషా పరిజ్ఞానానికి సంబంధించిన ప్రతిభా పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. ఈ పోటీలు ఆంగ్ల భాషా ప్రావీణ్య సాధనకు విద్యార్థులను సిద్ధం చేస్తాయని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు డేవిడ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీలు హక్కుల సాధనకు ఉద్యమించాలి

గ్రామ కమిటీ సభ్యులతో జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ

షాబాద్, జనవరి 3: బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని నాగరకుంటలో బీసీ సేన సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. బీసీ సేన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పాలమాకుల ఆనందం, ఉపాధ్యక్షులుగా కలాల్ రమేశ్‌గౌడ్, బర్క మహేందర్, ప్రధాన కార్యదర్శిగా రాకేశ్, కార్యదర్శులుగా వెంకటయ్య, కృష్ణయ్య, శ్రీశైలం, రవి, రమేశ్, ట్రెజరర్‌గా రాజేందర్‌గౌడ్, సభ్యులుగా మల్లేశ్, వెంకటేశ్, సతీశ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులస్తులకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు స్వెటర్ల పంపిణీ

స్వెటర్లు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు, నాయకులు

పెద్దఅంబర్‌పేట, జనవరి 3: హైకోర్టు అడ్వకేట్ రాయపోలు భాస్కర్ సహకారంతో గ్రేటర్ నల్లగొండ ఎంజేఎఫ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలోని 130 మంది పారిశుధ్య కార్మికులకు శుక్రవారం స్వెటర్లు పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని తారామతిపేటలో జరిగిన కార్యక్రమంలో తారామతిపేట, బాచారం, గౌరెల్లి, కుత్బుల్లాపూర్‌లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు స్వెటర్లు అందజేసినట్టు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. క్లబ్ ప్రతినిధులు కృష్ణారెడ్డి, మన్యం నరసింహారెడ్డి, తారామతిపేట మాజీ సర్పంచ్ మహేశ్‌గౌడ్, నాయకులు బొర్ర సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్న వెల్‌స్పన్ ఫౌండేషన్ సభ్యులు

షాబాద్, జనవరి 3: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని వెల్‌స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ అన్నారు. శుక్రవారం వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో షాబాద్‌లోని కేజీబీవీ, బాలికల ఉన్నత పాఠశాలల్లో కెరీర్ గైడెన్స్, ఆరోగ్యం, జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. చదువులో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రత్యేకాధికారి కృష్ణకుమారి, బాలికల పాఠశాల హెచ్ఎం యామిని, వెల్‌స్పన్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ భద్రయ్య, బీసీఐ మేనేజర్ పవన్‌కుమార్, కెరీర్ గైడెన్స్ ట్రెనర్స్ పీసీటీ టీమ్ కాకినాడ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి సేవలు మరువలేనివి

- ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాల నాయకులు
- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన నాయకులు, ఉపాధ్యాయులు
- మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే దేశానికి చేసిన సేవలు మరువలేమని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు. సావిత్రీబాయి జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. తొలి మహిళా గురువుగా బాలికల చదువుకు శ్రీకారం చుట్టిన సావిత్రీ బాయి పూలే నేటి మహిళా లోకానికి ఆదర్శమన్నారు.

ఆమనగల్లు : సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చేవెళ్ల టౌన్: సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, అర్డీవో చంద్రకళ

షాద్‌నగర్‌టౌన్ : సావిత్రీబాయిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఆమనగల్లు : సమాజంలో మహిళలకు విద్య నేర్పిన విద్యా ప్రదాత సావిత్రీబాయిపూలే అని బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ, బీసీ కులాల ఐక్య వేదిక, ఎమ్మార్సీ భవనం ప్రాంగణంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో, వివేక విద్యాభారతి పాఠశాలలో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయిపూలే చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగిళ్ల జగన్, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, సీనియర్ నాయకులు ఎంగలి రఘు, సయ్యద్ ఖలీల్, వస్పుల సాయిలు, నాయకులు వెంకటేష్, కొమ్ము ప్రసాద్, ఎనుమల్ల రమేష్, చంద్రునాయక్, శివకుమార్, సైదుల్ గౌడ్, వస్పుల రంజిత్, జగన్, లండం యాదయ్య, గణేష్, మహేష్, దేవేందర్, గణేష్‌నాయక్ , యుటీఎఫ్ నాయకులు పబ్బతి ఆంజనేయులు , సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో..

చేవెళ్ల టౌన్ : మహిళ అభ్యుదయానికి దిక్సూచి సావిత్రీ బాయి పూలే అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్ల అర్డీవో చంద్రకళ తెలిపారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్లలోని ప్రభుత్వ పాఠశాల అవరణలోని సావిత్రీబాయిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాలు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాలతికృష్ణా రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెహర్సిస, ఉపాధ్యాయురాలు వాణి సక్కుబాయి, నాయకులు ఉన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి

షాబాద్ : విద్యార్థులు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ సర్పంచ్ తమ్మలి సుబ్రహ్మణ్యేశ్వరి, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం యామిని అన్నారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా షాబాద్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు నర్సింహులు, రజక సంఘం జిల్లా జేఏసీ అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య తదితరులు సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాల లతో పాటు తెలంగాణ గురుకుల పాఠశాల, సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయురాలు సావిత్రీబాయి

షాద్‌నగర్‌టౌన్ : మహిళలకు విద్యనందించడానికి సావిత్రీబాయిపూలే చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న ఆమె విగ్రహానికి శుక్రవారం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, డైరెక్టర్ కరుణాకర్, మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, నాయకులు చెన్నయ్య, తిరుపతిరెడ్డి, రఘు, బాల్‌రాజ్, బస్వం, భార్గవ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీం, మాధవులు దిలీప్, నీరటి వాసు పాల్గొన్నారు. షాద్‌నగర్ జేఏసీ ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో మనోహర్, జేఏసీ తాలుకా అధ్యక్షుడు జనార్ధన్, నాయకులు బాల్‌రాజు, కరుణాకర్, తిరుమలయ్య, రాము, నర్సింహులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల్లో అక్షర జ్యోతి

మొయినాబాద్ : భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి పూలే అణగారిన వర్గాల ప్రజల్లో అక్షర జ్యోతి వెలుగునిచ్చిందని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రీబాయి పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భాస్కర్, యాదగిరి, రాజు, గిరిబాబు, శ్రీనివాస్‌రజక, దయాకర్, కృష్ణారావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పెద్దఅంబర్‌పేట : దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని రావినారాయణరెడ్డి కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. బాలికలు చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెన్సులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు వినోద్‌నాయక్, గర్ల్స్ కన్వీనర్ శ్రావణి, పార్వతి, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నంరూరల్ : సావిత్రీబాయిపూలే జీవితాన్ని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు, పలు పార్టీల నాయకులు కొనియాడారు. సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్ : మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి సంఘం సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, బీఆర్ఎస్ మండల, గ్రామాధ్యక్షులు పరమేశ్, రామకృష్ణ, నాయకులు లాయక్‌అలీ, నర్సింహ, సేవ్యానాయక్, పాండునాయక్, మహేశ్, గణేశ్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, సంతోశ్, దేవేందర్‌గౌడ్, సేవ్యానాయక్, పాండునాయక్, లింగం, జంగయ్య, కృష్ణ, దాసు, శ్రీను, ఉపేందర్, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులలో..

మాడ్గుల : మండల పరిధిలోని ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అవరణలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులతో కలిసి హెచ్ఎం పర్వతాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన్నెగూడ చౌరస్తాలో..

తుర్కయాంజాల్ : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి బీఎస్పీ మున్సిపాలిటీ అధ్యక్షుడు పట్నం రమేశ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు : మండల పరిధిలోని పలు పాఠశాలల్లో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెంజర్ల, సిద్దాపూర్‌లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో అంగూర్‌నాయక్, శేఖర్‌రెడ్డి, అఫ్రోజ్, అర్బస్, జైపాల్, రమేశ్, ఎర్రోళ్ల కృష్ణ, అజ్జుపాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్ : మండల పరిధిలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

చేవెళ్ల రూరల్ : సావిత్రతీ బాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అంతారం జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను జీహెచ్ఎం రామారావు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్: బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ తమ్మలి సుబ్రహ్మణ్యేశ్వరి, హెచ్ఎం యామిని

మొయినాబాద్: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..

పెద్దఅంబర్‌పేట : టీచర్‌ను సన్మానించి విద్యార్థులకు పెన్సులు అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

క్యాలెండర్, డైరీలను అవిష్కరిస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు, జనవరి 3 : గ్రామీణ ప్రాంతప్రజలకు చట్టాలు, న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది, ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యుడు యాదిలాల్ ఆధ్వర్యంలో రూపొందిన నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గొర్రె పవన్‌కుమార్ రెడ్డి, ఏజాక్, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి ఉన్నారు.

మరో రెండు సొసైటీలు మంజూరు చేయాలి



డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన యాచారం పీఏసీఎస్ పాలకవర్గం

యాచారం, జనవరి 3 : యాచారం మండలానికి మరో రెండు సొసైటీలను మంజూరు చేయాలని పీఏసీఎస్ పాలకవర్గం సభ్యులు కోరారు. పీఏసీఎస్ పాలకవర్గం సభ్యులు చైర్మన్ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యను కలిశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చొరవతో సొసైటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపి నట్లు వారు ఆయన దృష్టికి తెచ్చారు. మండల పరిధిలోని మాల్, మేడిపల్లి గ్రామాల్లో నూతన పీఏసీఎస్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. యాచారం పీఏసీఎస్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యాచారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, సీఈవో నాగరాజు, డైరెక్టర్లు మద్దెల శశికళ, మక్కపల్లి స్వరూప, మధుకర్‌రెడ్డి, కొండాపురం కళమ్మ, లక్ష్మయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

ఆమనగల్లు, జనవరి 3 : తలకొండపల్లి మండల కేంద్రంలోని దొంగ రోడ్డు చౌరస్తాలో నూతనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం నిర్మాణం చేపట్టాడానికి నిర్మించిన దిమ్మెను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పూలే అంబేద్కర్ జాతర వ్యవస్థాపక అధ్యక్షుడు జి. సుధాకర్ డిమాండ్ చేశారు. దిమ్మె కూల్చివేతను నిరసిస్తూ శుక్రవారం నాడు ఆఖిల పక్ష రాజకీయ పార్టీలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ దిమ్మెను గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారన్నారు. అనంతరం సీఐ ప్రమోద్‌కుమార్‌కు నిందితులను శిక్షించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిల పక్షం, దళిత సంఘం నాయకులు పెరుమల్ల జ్యోతయ్య, రఘురాములు, రఘుపతి, వెంకటయ్య, రమేష్, జోగు రమేష్, యాదయ్య, డేవిడ్, కృష్ణ, నర్సింహ, చెన్న కేశవులు, రాంచంద్రయ్య, గణేష్, సురేష్, మహేష్, కుమార్, దర్పల్ల శంకర్, యాదయ్య, వెంకటయ్య, జంగయ్య, చెన్నయ్య, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీ.. వ్యక్తి మృతి

నందిగామ, జనవరి 3 : ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని పీర్ల గూడ గ్రామానికి చెందిన గుంటి నర్సింహులు (55) బైక్‌పై నర్సప్పగూడకు వచ్చి తిరిగి వెళ్తున్నాడు. చంద్రయాన్‌గూడ సమీపంలోకి రాగానే ఆరీసీ బస్సు వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టడంతో నర్సింహులు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాచారం, జనవరి 3: మండల పరిధిలోని మాల్ 11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఆ శాఖ అధికారులు తెలిపారు. చెట్లకొమ్మ ల తొలగింపు, విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా తక్కళ్లపల్లి, తక్కళ్ల పల్లితండా, వేపపూరితండా గ్రామాలు, వ్యవసాయ పొలాలకు, నందివనపర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని నందివనర్తి, బొల్లి గుట్టతండా గ్రామాలు, వ్యవసాయ పొలాలకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు. రైతులు సహకరించాలని కోరారు.

పశువుల అపహరణ

యాచారం, జనవరి 3 : మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో పశువుల పాకలో కట్టేసి ఉన్న పశువులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయిన ఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగింది. సీఐ నరసింహారావు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన గొరిగె చంద్రయ్య గురువారం పశువులను పాకలో కట్టేసి సాయంత్రం ఇంటికెళ్లాడు. ఉదయం పొలానికి వచ్చి చూడగా రెండు బర్రెలు, రెండు బర్రె దూడలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యాడు. చుట్టు పక్కల ఎక్కడా వెతికినా కనిపించకపోవడం

వీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్

విజేతలకు షీల్డ్ అందజేసిన నిర్వాహకులు

చేవెళ్ల రూరల్, జనవరి 3 : సూర్య డెవలపర్స్ ఆధ్వర్యంలో విలేజ్ ప్రీమియర్ లీగ్ (వీపీఎల్) సీజన్-10 క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. శుక్రవారం ఫైనల్ పోటీల్లో చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాలకు చెందిన 6 టీంలు తలపడగా మొదటి స్థానం ఊరెళ్ల, రెండో స్థానం తాళ్లపల్లి, మూడో స్థానం ఎర్రోనిగూడ, సిల్వర్‌కప్ రన్నరప్‌గా దేవునిఎర్రవల్లి టీం నిలిచింది. విజేతలకు షీల్డ్‌లు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దేవునిఎర్రవల్లి క్రికెట్ టీం సభ్యులకు స్పాన్సర్ షిప్ చేసిన స్థానిక సీనియర్ నాయకులు సామ విఠల్‌రెడ్డి, కరికె సత్యనారాయణకు క్రీడాకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత కృషి

ఆదిబట్లలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి తదితరులు

ఆదిబట్ల, జనవరి 3 : ఆదిబట్ల మున్సిపాలిటీని అంచెలంచెలుగా మరింత అభివృద్ధి చేస్తామని చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో రూ.29 లక్షలతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులు, కొంగరకలాన్‌లోని 5వ వార్డులో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో పెండింగ్‌లో ఉన్న ప్రతి పనిని పూర్తి చేయడానికి ప్రణాళిక ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్‌గౌడ్, కౌన్సిలర్లు వనం శ్రీను, నల్లవోలు లావణ్యాపాండురంగారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు సమ్మ శ్రీశైలం, పల్లె శ్రీకాంత్‌గౌడ్